రూ.2 లక్షల విలువ చేసే గల సిగరేట్ల స్వాధీనం



నవతెలంగాణ-సంగారెడ్డి : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారం టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు శుక్రవారం పలు దుకాణాలు, ఇళ్లల్లో దాడులు నిర్వహించారు. వివిధ రకాల అసాంఘిక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు సంగారెడ్డి శివాజీ నగర్‌కు చెందిన సద్దుల శ్రీనివాస్ ఇంటిపై పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో పాన్ మసాలా సరఫరాదారుడైన శ్రీనివాస్ వద్ద పలు దుకాణాలకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్న నిషేధిత సిగరేట్లు, గుట్కా, పాన్ మసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్ ఇంటిలో సాగర్ - 340, ఆర్ ఎం - 39, బ్లా బుల్ -267, మిరాజ్ - 130, విమల్ పాన్ మసాలా - 207, స్వాగత్ - 26, వి 1- 204, చైనీ- 5, ఎస్ ఆర్1- 328, బ్లాక్ లాబుల్ 18- 97, ధరివాలా- 29, సూయ్ ధర్ ఫూడి- 51, గాయి- 7, రాజ్ నివాస్- 35, రాజ్ శ్రీ- 28, ఎం- 10, ఆర్.ఆర్- 47, అంబర్- 7, పారిస్ సిగరెట్ బ్లాక్ -40 బాక్స్.లు, పారిస్ సిగరెట్లు- 40 బాక్స్.లు, ఏ 10 సిగరెట్- 11 బాక్స్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. పాన్ మసాలా, సిగరెట్ బాక్స్‌లను స్వాధీనం చేసుకొని, నిందితుడు శ్రీనివాస్‌ను తదుపరి విచారణకై సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

శనివారం | 13 జులై 2024 | www.navatelangana.com

మహిళా హెచ్ఎంపై దాడికి యత్నించిన టీపీఎస్ అధ్యక్షులు

నవతెలంగాణ-పాపన్న పేట : క్యాజువల్ లీవ్‌ల కోసం కక్కుర్తి పడ్డ టీపీయుఎస్ జిల్లా అధ్యక్షులు ఓ మహిళా హెచ్ఎంపై దాడికి యత్నించగా కేసు నమోదు చేసినట్లు పాపన్న పేట ఏఎస్సై సంగన్న తెలిపారు. మండల పరిధిలోని ఎంకెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్న జిడ్డ ఎల్లం ఇటీవల తూప్రాన్ మండలానికి బదిలీ అయ్యారు. ఎల్పీసీ తీసుకోవడానికి కొడుపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కె. ఆరోగ్యం వద్దకు వచ్చి క్యాజువల్ లీవులు తక్కువగా వినియోగించు కున్నట్లు నమోదు చేయాలని కోరాడు. కానీ అన్ని రకాల సెలవులను ఆన్‌లైన్ చేస్తున్నందున అలా తక్కువ నమోదు చేయడం కుదరదని ఆమె తెలిపారు. దీంతో ఎల్లం ఆగ్రహం వ్యక్తం చేస్తూ నేను ఓ యూనియన్ జిల్లా అధ్యక్షున్ని, అనుకుంటే అంతు చూస్తానంటూ కుర్చీ పైకి లేపినట్లు హెచ్ఎం ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వివరించారు.

పిల్లలకు చదువుతోనే భవిష్యత్తు

- చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
- పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశం
- ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు





నవ తెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థి దశ నుంచి కష్టపడి చదివితేనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, భోజనశాలను ఆమె పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. వంటగది స్టోర్ రూమ్ భోజనశాల పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటి నుండే విద్యార్థులు పోటీ పరీక్షలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో రెజ్లింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు ఇప్పటివరకు 11 సార్లు రెజ్లింగ్ స్టేట్ ఛాంపియన్షిప్ రెండుసార్లు నేషనల్ మెడల్స్ పొందినట్లు పాఠశాల రెజ్లింగ్ కోచ్ ప్రియాంక కలెక్టర్‌కు తెలిపారు. పాఠశాలలో అండర్ 14 నుంచి 17 సంవత్సరాలు వయసు గల విద్యార్థులు ఉన్నారని వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడలు విద్యార్థి మానసి కోలాసానికి దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు అన్ని రకాలుగా తీర్చిదిద్దడానికి గురుకుల పాఠశాలల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవుజా, తహశీల్దార్ రంగారావు, కళాశాల ఆర్సిఓ భీమయ్య ప్రిన్సిపల్ యోగేందర్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ హరిశంకర్‌లు పాల్గొన్నారు.

పేరుకే సంక్షేమ గురుకులాలు-సంక్షోభాలకు నిలయాలు

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్
- గురుకులల్లో ఆత్మహత్యలు ప్రమాదాలను అరికట్టాలి
- ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, బోధన ,బోధ నేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి
- కేవీపీఎస్ అధ్వర్యంలో ఆర్సిఓ కార్యాలయం ముట్టడి



నవ తెలంగాణ-పటాన్‌చెరు

గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో గల రీజినల్ కోఆర్డినేటర్ (ఆర్సిఓ) కార్యాలయం ముట్టడించారు. అనంతరం ఆర్సిఓ భీమయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకులాలు పేరుకే సంక్షేమని సంక్షోభాలకు నిలయాలుగా మారాయని ఆరోపించారు.. సంగారెడ్డి జిల్లాలో గత సంవత్సరంలో జిల్లాలోని అందోల్, రంజోల్ పాఠశాల్లో ఇద్దరు విద్యార్థులు చనిపోయారని, అలాగే ఇటీవల రాయికోడ్ పాఠశాలల్లో ఒక విద్యార్థి బిల్డింగ్‌పై నుంచి ప్రమాదవశత్తు క్రింద పడి ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతుందన్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని ఇలాంటి ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. అలాగే గురుకుల పాఠశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేరని వెంటనే నియమించాలని, అన్ని రకాల సబ్జెక్ట్ లకు బోధన సిబ్బంది లేక విద్యార్థులు విద్య సంవత్సరం నష్టపోతున్నారన్నారు. వెంటనే నియమించాలని, వంటసిబ్బంది, కేర్ టెకర్ పిఈటీ, వంటి వారిని తక్షణమే నియమించాలని నాణ్యమైన భోజనం అందించాలని, చాలా మంది పిల్లలకు ఇతర జిలల్లో సీటు రావడం వల్ల పిల్లల తల్లీ దండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని పూర్తి ఉచితంగా స్వంత జిల్లాకు మార్చడానికి ఎటువంటి రికమండేషన్ లేకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలను ఎపటికప్పుడు ఉన్నంతధికారులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అన్ని వెళ్లాలా అందుబాటులో ఉండేలా చూడాలని వర్షాకాలం ఉన్నందున పారిశుధ్యం విరివిగా చేపట్టాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనంపెట్టాలన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ సహాయకార్యదర్శి మల్లేశం అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజేష్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, కేవీపీఎస్ సామాజిక సంఘాల నాయకులు జయ కుమార్ ప్రభాకర్ శ్రీను రాజేష్ మహేష్ ప్రభ, నాగరాజ్ హరీష్ విష్ణువర్ధన్ సురేష్ మొగులయ్య భాను తేజ వేణు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారంలో ముందున్న సీఐటీయూ

- పార్కర్ యూనియన్‌అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్
- పార్కర్ పరిశ్రమంలో సీఐటీయూ జెండా ఎగరవేత



నవ తెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల కష్ట సుఖాలలో సీఐటీయూ అండగా ఉంటుందని పార్కర్ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో పార్కర్ పరిశ్రమలో సీఐటీయూ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం పాటుపడుతున్న సంఘం సీఐటీయూ అని అన్నారు. సీఐటీయూ ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. కార్మిక చట్టాల పైన పూర్తిగా అవగాహన ఉన్న సంఘం సీఐటీయూ సంఘమన్నారు. సిఐటియు ఉన్నచోటనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. లేబర్ కోడ్‌లను తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా సవరించారని అన్నారు. లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కనీస వేతనాలను వెంటనే సవరించాలన్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య , జిల్లా ఉపాధ్యక్షులు పి .పాండురంగారెడ్డిలు మాట్లాడుతూ కార్మికులంతా సంఘటితంగా ఉండాలని కోరారు. ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ డి.పోచయ్య నాయకులు అంజయ్య, పోచయ్య, సాయిలు, రాఘవేంద్రరావు, పాపయ్య ,లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పై అధికారుల ఒత్తిడి తాళలేక ప్రభుత్వ ఉద్యోగి మృతి

వీధిన పడ్డ కుటుంబం





నవ తెలంగాణ-పుల్కల్

సంగారెడ్డి జిల్లా పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని చౌటకూర్ ఫారెస్ట్ రేంజిలో 1992 నుంచి మిన్పూర్ గ్రామానికి చెందిన బి బాలేష్ (50) ప్లాంటేషన్ వాచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇటీవల అనివార్య కారణాలవల్ల అతని కాలుకు చిన్న గాయమైంది. దీన్ని ఆసరాగా చేసుకున్న పై అధికారులు ఇక నుంచి నీవు విధులకు రావద్దు అంటూ బాలేస్‌కు సూచించారు. పై అధికారుల ఆదేశాలతో బాలేష్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దీంతో అతను కొన్ని నెలల నుంచి తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అనునిత్యం పై అధికారుల ఒత్తిడి పెరగడంతో అతను దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రతి రోజు లాగానే గురువారం యధావిధిగా విధులకు హాజరయ్యాడు. అయినా కూడా పై అధికారులు తీవ్ర ఒత్తిడి చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురైన బేగరి బాలేష్ గురువారం రాత్రి ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన బాలేష్‌ను పుల్కల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించే సమయంలో మార్గమధ్యలోనే బాలేష్ తుది శ్వాస విడిచాడని అక్కడి వైద్యులు చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. బాలేష్ మరణ వార్త విన్న గ్రామస్తులు ఒక్కసారిగా కన్నీరు పెట్టారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయాన్ని అతని కుటుంబ సభ్యులు పై అధికారులకు సమాచారం అందించారు. బాలేష్ మరణ వార్త తెలుసుకున్న ఫారెస్ట్ డివిజన్ మేనేజర్ విజయభారతి తమ సిబ్బందితో కలిసి హుటా హుటిన శుక్రవారం ఉదయం 10 గంటలకు సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన బాలేష్ మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు అంతేకాకుండా దహన సంస్కరాల కోసం రూ. 7500 ల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయభారతి మాట్లాడుతూ తమ ఫారెస్ట్ రేంజ్‌లో విధులు నిర్వహిస్తున్న బాలేష్ మృతి చెందడం బాధాకరమన్నారు. బాలేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు తమ పై అధికారులకు నివేదికలు సమర్పిస్తామన్నారు. అంతేకాకుండా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. వీరి వెంట ప్లాంటేషన్ మేనేజర్ నీలకంఠం, రవికుమార్, ప్లాంటేషన్ వాచర్స్ మొగులయ్య, జగన్నాథం, శంకరయ్య, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని ఘనంగా స్వాగతించిన నాయకులు



నవ తెలంగాణ-న్యాల్‌కల్

ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ ఉత్సవాల్లో వరాయి మాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు హాజరైన జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యజ్ఞ హెూమాలతో పూజలు నిర్వహించారు. ప్రజలు సంతోషంగా పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారి వేడుకున్నారు. వారిని సాదరంగా ఆహ్వానించారు ఎంపీ ఉత్సవాలలో పాల్గొనడం సంతోషకరమని ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ అన్నారు . అనంతరం మెటల్ కుంట గ్రామంలో రిటైర్డ్ ఆర్మీ చిరంజీవి రెడ్డి సరిత ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, మాజీ మంత్రి చంద్రశేఖర్‌లు పాల్గొని రిటైర్డ్ ఆర్మీ వారిని సత్కరించారు. మండలానికి ఎంపీ మొదటిసారి రావడంతో కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతించారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెటల్ కుంట తిరుపతి రెడ్డి , మాజీ జెడ్పిటిసి చంద్రప్ప , ముంగి శ్రీనివాసరెడ్డి , నాగేష్ , బలరాం రెడ్డి , వెంకన్న , తదితరులు పాల్గొన్నారు .

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, కలెక్టరేట్ ముట్టడి

- విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి
- పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ.రాజేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ.రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఐటిఐ నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, పెరిగిన ధరలకు కనుగుణంగా స్కాలర్షిప్ మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం డిఆర్‌ఓకి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 2019 నుంచి ఇప్పటి వరకు బకాయిలు పేరుకొని ఉన్నాయన్నారు. 2019- 2020 - 800 కోట్లు, 2020-2021 -2356 కోట్లు,2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి ఏర్పడిందన్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుంచి అప్పులు తెచ్చి నడుపుతున్న పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థి సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ వాణి , కో కన్వీనర్ సాక్షి, జిల్లా సహాయ కార్యదర్శి శీను, జిల్లా ఉపాధ్యక్షులు రజనీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు రవికిరణ్, విష్ణు వర్ధన్, హరీష్, నాయకులు ప్రశాంత్, మహేష్, రాము తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

50 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఈఎస్ఐ రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయం ముట్టడి
- హాస్పిటల్ ఏర్పాటు, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లో 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ గత కొన్నిరోజులుగా పోరాడుతున్నది. ఇందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఈఎస్ఐ డైరెక్టర్ కార్యాలయాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో ముట్టడించారు. డైరెక్టర్ కార్యాలయానికి జహీరాబాద్ ప్రాంతం నుంచి కార్మికులు వందలాదిగా తరలి వెళ్లి డైరెక్టర్ ఆఫీస్ ముందు బైఠాయించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంతో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల ఈఎస్ఐ డిస్పెన్సర్ల ద్వారా మెరుగైన వైద్యం సౌకర్యాలు అందించాల్సిన ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని, ఈ వైఖరి సరైంది కాదని తక్షణమే జహీరాబాద్లో 50 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఈఎస్ఐ సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలు కార్మికుల ద్వారా వస్తున్న ఈఎస్ఐ బోర్డు కనీసం సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలం కావడంతో పాటు కనీస సౌకర్యాలు అయిన వైద్య



సదుపాయాలు, సిబ్బంది ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు డిస్పెన్సర్లను ఆధునికరించాలని, జహీరాబాద్‌లో 50పడకల పడకల ఈఎస్ఐ హాస్పిటల్, లోకల్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామన్నారు. జహీరాబాద్ నుండి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఈఎస్ఐ దేశాలకు రావాలంటే కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనేక రకాల ఇబ్బందుల గురికావాల్సి వస్తుందని ఈ విషయాన్ని బోర్డు ప్రభుత్వం గ్రహించాలన్నారు. పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అంగవైకల్యానికి గురై వారు చికిత్సల కోసం హైదరాబాద్ ఈఎస్ఐ వైద్యశాలకు వచ్చేందుకు కొన్ని వేల రూపాయలు ట్రాన్స్పోర్ట్ ద్వారా ఖర్చు చేయాల్సి వస్తుందని ఈ విధానం మంచిది కాదన్నారు. జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ లో హాస్పటల్ ఏర్పాటు అయ్యేవరకూ ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో ఈఎస్ఐ ఐపి హెూల్డర్స్ సంఖ్య, తదితర అంశాలను పరిశీలించి హాస్పటల్ ఏర్పాటుకు ప్రతిపాదలు పంపుతామని హామీ ఇచ్చారు. తమ న్యాయమైన సమస్యను పరిష్కరించుకునేందుకు స్వచ్ఛందంగా వివిధ పరిశ్రమల నుంచి ప్రభుత్వ రంగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఈశ్వర్ రావు, సోమన్న, మహీంద్రా అండ్ మహీంద్రా, సిఐఈ మహీంద్రా ట్రాక్టర్స్, పిరామిల్, రాక్ వూల్, మున్సిపల్, ప్రభుత్వ హస్పిటల్, ముంగి, అల్ల, మంగళ తదితర పరిశ్రమలు, రంగాల ప్రధాన కార్యదర్శులు, నాయకులూ పీ. రాజిరెడ్డి, సందీప్ రెడ్డి, గణేష్, మల్లేష్, యశోదమ్మ, ఎలీషా, మోహన్, నరేష్, పాషా, అనిల్, రాములు, అలీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ కాలువ మాకొద్దు

- భూ నిర్వాసితుల నిరాహార దీక్ష
- కొండపోచమ్మ భూనిర్వాసితులకు అండగా ఉంటా
- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కొండపోచమ్మ నుంచి సంగారెడ్డి వెళ్తున్న కెనాల్ మాకొద్దంటూ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నర్సాపూర్, శివంపేట్, మనోహరాబాద్ మండలాలకు చెందిన కొండపోచమ్మ భూ నిర్వాసితులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే కాలేశ్వరం కాలువ తోపాటు రీజినల్ రింగ్ రోడ్డులో తమ భూములు పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిగా ఉన్న తమ భూములు కొండపోచమ్మ నుంచి సంగారెడ్డి వెళ్తున్న కెనాల్‌లో పోతే తాము బ్రతికేది ఎలా అని, సంగారెడ్డి కెనాల్ మాకు వద్దంటూ రైతుల స్పష్టం చేశారు. అయితే దీక్ష చేస్తున్న రైతుల వద్దకు స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండపోచమ్మ భూనిర్వాసితులకు తన పూర్తి మద్దతు ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని లేదా రైతుల భూములకు మార్కెట్ కలుగునంగా నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు యాదగౌడ్, మహేష్ గౌడ్, నరసింహారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు భాబ్య నాయక్ , రామ గౌడ్, బిక్షపతి, సత్యం గౌడ్ పాల్గొన్నారు.

వన మహెూత్సవ లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలి

- గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలి
- వన మహెూత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-పటాన్ చెరు

వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను శతశాతం పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో శుక్రవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటించారు. గ్రామంలోని పాఠశాలను గ్రామపంచాయతీ కార్యాలయంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడారు. గృహ జ్యోతి కార్యక్రమంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించిన లబ్ధిదారులకు ఉచిత విద్యుత్తు వస్తుందా లేదా అని కలెక్టర్ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత విద్యుత్తు రాకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వనమోత్సవంలో భాగంగా శాఖల వారిగా కేటాయించిన లక్ష్యాలను పుర్తి చేయుటకు పక్క యాక్షన్ ప్లాన్స్ రూపొందించి, మొక్కలు నాటి ప్రదేశాలను గుర్తించాలని, నాటిన మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రామేశ్వరం బండ పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటేందుకు మొక్కలు పంపిణీ చేయాలని, వనమహెూత్సవం కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటి పూర్తిస్థాయి లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం సీజన్లో గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామాలలో ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని టైర్లు, పూలకుండీలు, ఫ్రిడ్జు, కూలర్లు, కొబ్బరి బోండాలలో నీరు నిల్వ ఉండకుండా, వ్యాధుల ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీరు ఎక్కువ కాలం నిలువ ఉంటే డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలకు వివరించాలన్నారు. పాఠశాలలో వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు. పైప్ లైన్ లీకేజీలో మారుమతులు చేయాలని మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయాలని, ప్రతివారం దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా ఎంపీడీవోలు శ్రద్ధ వహించాలన్నారు. పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవుజ తహశీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ ఆదిశంకర్, పంచాయతీ సెక్రటరీ భవాని, ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
శనివారం | 13 జులై 2024 | www.navatelangana.com

కుక్కల బెడద నుంచి రక్షించాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

పట్టణంలో కుక్కల బెడదను నివారించి, ప్రజలను రక్షించాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు ద్వారకా రవి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ద్వారకా రవి మాట్లాడుతూ పట్టణంలో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కల నుంచి పట్టణ వాసులను రక్షించాలని కోరారు. ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని ఎల్లమ్మ పోచమ్మ దుర్గమ్మ భవాని మాత దేవాలయాలకు రంగులు వేయించాలని కోరారు. ద్విచక్ర వాహన చోదకులకు కళ్ళల్లో దుమ్ము ధూళి పడుతుందన్నారు. సంగారెడ్డి మెయిన్ రోడ్డు, బైపాస్ రోడ్డు నందు రోడ్డుపైన మట్టి పేరుకుపోయిందని, రోడ్లను శుభ్రపరచాలని, మట్టిని తొలగించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ సానుకూలంగా స్పందించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కసిని వాసు, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అజయ్, బాలమురళీధర్, సతీష్, ప్రవీణ్, తులసి రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-జిన్నారం

టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ మేరకు టిజిఐఐసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డిని జిన్నారం మాజీ ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్ , జిన్నారం బ్లాక్, మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, కొడకంచి వడ్డే కృష్ణ, గుమ్మడిదల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్, సోలక్ పల్లి గోపాల్ రెడ్డి బృందం ఘన సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా బాధ్యతలు నిర్వహిస్తామని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు వాకబు చేశారని జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రేణులు పాల్గొన్నారు.

మానూర్ ఎస్ఐగా



నవతెలంగాణ-మానూర్

మనూర్ మండల ఎస్ఐగా రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన మూడ్ అంబ్రయ్య పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

నూతన ఎస్సైగా క్రాంతి కుమార్



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ పాటిల్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. కావున ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చిన్న చిన్న సమస్యలు తలెత్తితే గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకునే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. మందుబాబులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

పేటలో ఫ్రైడే-డ్రై డే



నవతెలంగాణ-సదాశివపేట

శుక్రవారం మధ్యాహ్నం సీజనల్ వ్యాదులు (డెంగ్యూ, మలేరియా) ప్రబలకుండా అవగాహనా కార్యక్రమంలో భాగంగా 26 వ వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఛైర్మెన్ అపర్ణ పాటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్ , మున్సిపల్ కమీషనర్ ఉమా , గౌరవ కౌన్సిలర్స్ , ఏ.ఇ రాజేష్ , మేనేజర్ ఉమేందర్ సింగ్, టిపిఎస్ రఘు , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అశోక్ మునిసిపల్ సిబ్బంది,కాలనీ వాసులు పాల్గొన్నారు. దోమలు పుట్టకుండా పూల కుండీలలో నీళ్లు తొలగించారు. తడి చెత్త, పొడి చెత్త సపరేటుగా ఇవ్వాలని రెండు రకాల డబ్బాలను వార్డ్ ప్రజలకు పంపిణీ చేశారు.

ఎస్ఐగా నరేష్ బాధ్యతలు



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల నూతన ఎస్ఐగా టి నరేష్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్సై రాజేందర్ రెడ్డి బదిలీపై జహీరాబాద్ డివిజన్ పరిధిలోని చేరాగ్ పల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు సహకరించాలన్నారు.

శ్రీత కర్మాగారం యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని శ్రిత కెమికల్ కర్మాగారంపై చర్యలు తీసుకోవాలని ఝరాసంగం, కుప్పానగర్ గ్రామస్తులు రాహుప్, రవి, సిద్దన్న, సంగమేశ్వర్, శ్రీనివాస్, రోహిత్, శ్రీకాంత్, రోడ్డు మార్గంపై వెళ్తున్న వాహనదారులు డిమాండ్ చేశారు. రాత్రి వేళలో కర్మాగారం నుంచి విపరీతమైన దుర్వాసన వస్తుందని.. దీనితో అనేక రోగాల బారిన పడుతున్నామని వారు వాపోయారు. పిసిబి అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోందని ఆయా గ్రామల ప్రజలు ఆరోపిస్తున్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల కోసం అందోల్ మండలానికి విడుదల చేసిన రూ.2.23,25,868ల చెక్కులను శుక్రవారం ఆందోల్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉదయ్ భాస్కర్, అందోల్ మండల, జోగిపేట మున్సిపల్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. గత కొంతకాలంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు విడుదలలో జాప్యం జరిగిన విషయం పాఠకులకు విధితమే. ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి లబ్ధిదారుల కోసం నిధులను విడుదల చేయడంతో లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మనాభరెడ్డి, అక్సానిపల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, రంగా సురేష్, హరికృష్ణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, నాయకులు పట్ ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలంలోని శేరి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆక్షె తండాకు చెందిన జాదవ్ బిక్కు నాయక్ గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి ఎన్నారై గుర్రపు మచ్చేందర్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మృతుడి కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ మారుతి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బాషిత్, మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ రాజు,మాజీ సర్పంచ్ శంకర్, కాంట్రాక్టర్ ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

హైదరాబాద్ ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్. ప్రితంను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం కలిసి శాలువా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, కృష్ణ, సాయిలు కార్యకర్తలు తదితరులు కలిసి ప్రితంకు శుభాకాంక్షలు తెలిపారు.

కోహిర్ ఎస్సైగా అరుణ్ కుమార్



నవతెలంగాణ-కోహీర్

కోహీర్ ఎస్సైగా అరుణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై కిష్టయ్య బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఎస్ఐ అరుణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాననన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదము అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి అరికడతామన్నారు

జిన్నారంలో దంచి కొట్టిన వర్షం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం దంచి కొట్టడంతో రైతాంగం సంతోషం వ్యక్తం చేశారు. సాయంకాలం వేళ దట్టంగా ఆకాశంలో కమ్ముకున్న మేఘాలు జల్లులుగా కురవడంతో స్థానికులు ఆనందపడ్డారు. కాగా గడిచిన కొన్ని రోజులుగా వర్షాలు మొహం చాటేయడంతో కాస్త ఇబ్బందిగా అనిపించిందని వ్యవసాయ సీజన్లో పనుల మాటేమిటోనన్న ఆదుర్దా కూడా ఆవహించిందని పలువురు రైతులు వాపోయారు. చెరువు కుంటలు నిండేలా పెద్ద వర్షాల కోసం ఎదురు చూస్తున్నాం అంటూ జిన్నారం మండలానికి చెందిన పలువురు రైతులు అభిప్రాయపడ్డారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- సుమారు రూ.36 లక్షల విలువ గల 43 తులాల బంగారం, 5 కిలోల వెండి, 2మోటార్ సైకిల్స్ స్వాదీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్.



నవతెలంగాణ-సంగారెడ్డి

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ ఏ.సంజీవరావు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అదనపు. ఎస్పీ మాట్లాడుతూ నిందితులు జాదవ్ జైరాం, జాదవ్ శంకర్ ఏ శంకు, ఇప్పు సింగ్ ఏ ఇప్పు ముగ్గురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, సిరిసిల్ల తదితర జిల్లాలో గ్రామ శివారు ప్రాంతంలో తాళం వేసిన ఇండ్లను ఎంచుకొని రాత్రి నేరాలకు పాల్పడుతూ తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదిస్తూ జల్సాలు చేస్తున్నారు. ఇదే క్రమంలో గత నెల జూన్ 2వ తేదీ అర్ధరాత్రి సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం ఎర్రారం గ్రామంలో తాళం వేసి ఉన్న 8 ఇండ్లు, జూన్ 8వ తేదీ అర్ధరాత్రి మాసాన్ పల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇండ్లు, జూన్ 14 వ తేదీ అర్ధరాత్రి చౌటాకూర్ గ్రామంలో 5 తాళం వేసి ఉన్న ఇండ్లలో తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడి బంగారు వెండి ఆభరణాలు నగదు చోరీ చేశారు. పలు సెక్షన్ల కింద జోగిపేట, పుల్కల్ పోలీసు స్టేషన్‌లలో నమోదైన ఈ నేరాలకు సంభందించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, జోగిపేట సీఐ అనిల్ కుమార్ పర్యవేక్షణలో పుల్కల్ ఎస్.ఐ. శ్రీకాంత్, జోగిపేట ఎస్.ఐ. అరుణ్ కుమార్ కొంత మంది సిబ్బందితో టీంను ఏర్పాటు చేసి అంతర్ జిల్లా దొంగల ముఠాను పట్టుకోవడానికి దొరికిన క్లూస్‌తో గత నెల రోజులుగా గాలిస్తున్నారు. శుక్రవారం ఉదయం 6:00 గంటలకు సిర్గాపూర్ మండలం బిబియా నాయక్ తాండాలో నేరస్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు చేసిన నేరాలను ఒప్పుకోవడంతో వారి వద్ద నుంచి కొంత నేర సొత్తును, దొంగ సొత్తు తీసుకుంటున్న మాలి భాయ్, రాఖీ భాయ్‌ను నేరానికి ఉపయోగించిన బైక్ సెంట్రింగ్ రాడ్, గ్లాస్ లను రికవరీ చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. 8 జిల్లాల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న జాదవ్ జైరాం, జాదవ్ శంకర్, ఇప్పు సింగ్ ఏ ఇప్పు ముగ్గురు వ్యక్తులు వివిధ జిల్లాలలో గతంలో 67 ఆస్తి సంబంధిత నేరాలలో ప్రమేయం ఉందన్నారు. గతంలో పలు ఆస్తి కేసుల్లో అరెస్టు అయ్యాడని తెలిపారు. అతనిపై చాలా ఎన్.బి డబ్ల్యూ లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2017 నుంచి పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, జోగిపేట సి.ఐ. అనిల్ కుమార్, ఎస్.ఐ.లు అరుణ్ కుమార్, శ్రీకాంత్, సిసియస్. టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ అంతర్ జిల్లా దొంగల ముఠాను పట్టుకొన్న మొత్తం టీంను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు అందించడం జరుగుతుంది అన్నారు.

ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి

- సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి
- ఆసుపత్రిలో అన్ని టెస్టులను అందుబాటులో ఉంచాలి
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్



నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట్ ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్‌ను సస్పెండ్ చేయాలని, సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఏవో వాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు విపరీతంగా ఉన్నాయని, వైద్యులు అందుబాటులో ఉండడం లేదని, సిబ్బంది కూడా మధ్యాహ్నం నుంచి ఏ ఒక్కరు కూడా విధుల్లో ఉండకుండా ఇండ్లకు వెళ్లిపోతున్నారని ఆరోపించారు. దీంతో ప్రజలు వైద్యులు సిబ్బంది లేని కారణంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి సదాశివపేట పట్టణంలో నెలకొందన్నారు. నిత్యం వందల సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న ప్రజలకు సరైన టెస్టులు చేయకుండా తూతూ మంత్రంగా టాబ్లెట్లు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సరే స్కానింగ్ డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి టెస్టులను నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. వెంటనే సూపరింటెండెంట్‌ను విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఆధునీకరించి అన్ని పరికరాలను అందుబాటులో ఉండే విధంగా జిల్లా వైద్య అధికారులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం

- డిఆర్డిఓ అడిషనల్ పిడి బాల్రాజ్



నవతెలంగాణ-వట్‌పల్లి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డిఆర్‌డిఓ అడిషనల్ పిడి బాలరాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన వట్టిపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ మూడవ సామాజిక తనిఖీ నివేదికల. వివరాలను వెల్లడించారు. 2023-24 సంవత్సరానికి జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో కొన్ని అవకతవకలు జరిగినట్లు గ్రామాలలో జరిగిన నివేదికలు వెల్లడించాయన్నారు. మర్వెల్లి గ్రామంలో పనులు చేపట్టకుండానే కూలీల పేరుతో బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. కేరూరు గ్రామంలో నర్సరీ ఏర్పాటులో అవినీతి జరిగినట్లు తేట తెల్లమైందన్నారు. షాద్నగర్, అంబోజి బోగొడతాండ, గొర్రెకల్ తగితార గ్రామాలలో పనులు చేసి సంవత్సరం గడిచినప్పటికీ చేసిన పనులకు కూలి డబ్బులు అందలేదని కూలీలు గ్రామాలలో ఆరోపిం చినట్లు తెలిపారు. 18 గ్రామాలలో నాలుగు గ్రామాలు మినహా 14 గ్రామాలలో నలభై వేల రూపాయల అవినీతి జరిగిందని. రూ. 40 వేల రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. దుద్యాల గ్రామంలో చేపట్టిన ఉపాధి పథకం పనులకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబీకులకు జెడ్పిటిసి కుటుంబీకులకు సామాజిక తనిఖీ సమావేశం వద్దని తీవ్రవాగ్వాదం, ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టకుండానే హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగం చేస్తున్న వారి పేరుతో బిల్లులను కాజేసినట్లు తాజా మాజీ జెడ్పిటిసి అపర్ణ భర్త శ్రీకాంత్ తదితరులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఎస్ఆర్పి బాలు నాయక్, క్వాలిటీ కంట్రోలర్ అధికారి సాయి, ఎంపీడీవో, ఫిట్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చిన్న కుటుంబం చింతలేని కుటుంబం

- లాయర్ మంగళపర్తి వెంకటేష్



నవతెలంగాణ-కంది

చిన్న కుటుంబం చింత లేని కుటుంబమని, తక్కువ జనాభా గల దేశాలే ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్నాయని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ మంగళపర్తి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవంలో భాగంగా మండలంలోని మామిడిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనాభా నియంత్రణ, విద్యార్థుల పాత్ర అనే అంశంపైన విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపాన్యాస పోటీలలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలలో .కే.భాలాజీ, శివసాయికుమార్, సుప్రజ, వ్యాసరచన పోటీలలో బి.వైష్ణవి, కే.కీర్తన, పూజితలకు దాత శ్రీదర్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంగళపర్తి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివితే కఠినమైన పరీక్షలైనా అధిగమించవచ్చన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, క్లబ్ అధ్యక్షులు జార్జి మ్యాథ్యూ కార్యదర్శి యన్.రామప్ప, కోశాధికారి యస్.క్రిష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు మదన్మోహన్, రవికుమార్, కే.సిద్ధిరాములు, పి.వీణ, పి.సురేశ్ గౌడ్ లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు సహజమే



నవతెలంగాణ-మునిపల్లి

ఉద్యోగులకు బదిలీలు సహజమని. కానీ వారి సేవలు మాత్రం చిరస్థాయిగా నిలిచి ఉంటాయని మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ పేర్కొన్నారు. మండలంలోని మేళసంఘం గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల చెందిన పలువురు ఉపాధ్యాయులు బదిలీ అయిన సందర్భంగా వారికి వీడ్కోలు, నూతనంగా పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు ఆహ్వాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు భుజంగం,రత్నమ్మ గోపాల్, మంజు వాణి ,సంధ్యారాణి అనంత లక్ష్మి సిద్దేశ్వర్ లకు , నూతనంగా పాఠశాలకు బదిలిపై వచ్చిన ఉషారాణి, మోహన్ బాబు,బానుప్రకాష్,రమాదేవి, కవిత నిరూపమ లకు ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు వీరన్న, మాజీ సర్పంచ్ కొమ్ము గల్ల శ్రీనివాస్ ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెద్దగోపులారం జెడ్ పి హెచ్ ఎస్ నుంచి బదిలీపై వెళ్తున్న సుధాకర్ ,సుజాత ,రమేష్ ,సంగీత ,సత్యనారాయణ ,గోపాల్ తోపాటు ప్రాథమిక పాఠశాల నుంచి నిక్కత్ సుల్తానా లు బదిలీపై వెళ్తున్నవారిని శుక్రవారం పాఠశాల లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సన్మానించారు. పెద్దగోపులారం మాజీ ఎంపీటీసీ బి.పాండు కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ విద్యార్థులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం



- జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి అన్నారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బాలింతలకు, గర్భిణీలకు పిల్లలకు పటాన్‌చెరు మండలం ముత్తంగి అంగన్వాడి సెంటర్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పోషకాహారం కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని ఒత్తిడికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సుపద ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో నిర్మాణ కార్మికులకు చట్టాలపై, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రమా, ఏఎస్ఐ రమేష్, రేణుక, విశాల, ఆశలు, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే



నవతెలంగాణ-రామచంద్రాపురం: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ అన్నారు. డెంగ్యూ, మలేరియా, ఇతర వ్యాపక వ్యాధుల నివారణకు జిహెచ్ఎంసి చేపట్టిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ అవగాహన సదస్సును శుక్రవారం పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పుష్ప నగేష్ హాజరై విద్యార్థులకు ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన మెలకువలు తెలవాలని సూచించారు. ఎంతమోలోజి డిపార్ట్మెంట్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులు,సంప్‌లు,పూల కుండీలు,రిఫ్రిజిరేటర్లు మరియు దోమల వృద్ధికి దారితీసే ఇంటిలోని అన్ని ప్రదేశాలు, నీటి నిల్వ కంటైనర్‌లను వారానికోసారి శుభ్రపరచడం గురించి పౌరులకు అవగాహన కల్పించే లక్ష్యంతో మోక్ డ్రిల్ల్ చేశారు. అలాగే ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు నీటి నిల్వ ఉన్న ప్రదేశాలు వస్తువులను శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించా రు. ఈ సదస్సులో ఎంతఊట రాథోడ్, డిప్యూటీ కమీషనర్ సురేష్, శానిటేషన్ సూపెర్వైసర్ వెంకటేశ్వర్లు, ఎంతమొలజి ఏఈ శంకర్, మల్లికార్జున్, ఇజాజ్, సీఎం మల్లేష్, చిగురు శ్రీను, కిరణ్ గౌడ్, డాక్టర్ కల్పనా, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మొక్కలు నాటిన హెచ్ఎఫ్‌సి



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గిర్మాపూర్ గురుకుల పాఠశాలలో వండర్ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ సంగారెడ్డి బ్రాంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. క్లస్టర్ సేల్స్ హెడ్ జి.శశికాంత్, బ్రాంచ్ మేనేజర్ దుర్గాప్రసాద్‌లు మాట్లాడుతూ అడవులు పచ్చదనంతో కళకళలాడాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. అందుకే తాము కూడా తమ సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించామన్నారు. మొక్కలు నాటడానికి స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు తమ పిల్లల్ని ఎంత జాగ్రత్తగా పెంచుతామో మొక్కలను కూడా అంతే జాగ్రత్తగా పెంచుకోవాలన్నారు పుట్టినరోజు బహుమతిగా ఒక మొక్కను ఇచ్చి నాటించాలన్నారు. జీవన విధానంలో మొక్కలు నాటడం ఒక భాగం చేసుకోవాలని, అందుకే పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, శరత్, శ్రీపాల్ రెడ్డి, దినకర్, పండరి, పాఠశాల ఉపాధ్యాయులు మల్లేష్ , ఎలక్ట్రిషన్ లక్ష్మణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

చింతగుంట గ్రామంలో వన మహెూత్సవం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలం చింతకుంట గ్రామపంచాయతీలో శుక్రవారం వన మహెూత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను డీఆర్‌డిఓ పిడి జ్యోతి, అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు , డీఎఫ్ఓ శ్రీధర్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. వన మహెూత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్, ఎంపీడీవో రాజేష్ కుమార్ , ఎంపీఓ అశోక్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంని కలసిన కేబీఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు



నవతెలంగాణ -ములుగు

సీఎం రేవంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ములుగు మండలం క్షీరసాగర్ గ్రామానికి చెందిన కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొన్యాల బాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎంకు పూల గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. గతంలో క్షీరసాగరం నుంచి అనంత పద్మనాభ స్వామి ఆలయం మీదుగా నర్సంపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణానికి మంజూరైన రూ.3.60 కోట్లు, కళ్యాణ మండపం నిర్మాణానికి మంజూరైన రూ.1.70 కోట్లు, రెండు పడక గదుల నిర్మాణానికి సరైన రూ.2.58 కోట్లు, గ్రామంలో సీసీ రహదారుల నిర్మాణానికి మంజూరైన రూ.50 లక్షల నిధులు రద్దయినట్టు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతోపాటు క్షీరసాగర్ నుంచి వాగునూతి, రాజ్ ఖాన్ పేట మీదుగా కొల్తూరు వరకు ఉన్న తారు రోడ్డును రెన్యువల్ చేయాలని సీఎంను కోరారు.స్పందించిన సీఎం అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరి చేయిస్తామని హామీ ఇచ్చినట్టు బాల్ రెడ్డి తెలిపారు. నిధుల మంజూరు కి సీఎం హామీ ఇవ్వడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాత విషయాలను ఇరువురు చర్చించుకున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ నరేశ్ ఆర్థిక సహాయంతో 170 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్ అధ్యక్షత వహించారు. దాత నరేశ్ మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు రమేశ్ మాట్లాడుతూ.. దాతల సహకారం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కర్ణకంటి రేణుక వేణుగోపాల్, తాజా మాజీ ఉపసర్పంచ్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై పోలీసుల స్పెషల్ డ్రైవ్

- ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవు
- సీఐలు బి.సైదా, మురళి





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణంలో వాహనదారులు, షాపు యజమానులు ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసిన, సామాన్లు పెట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ సీఐలు బి.సైదా, ట్రాఫిక్ మురళి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు రోడ్డుపై వెళ్తున్న వారికి ఇష్టానుసారంగా బైక్ పార్కింగ్ వల్ల ఎన్నో ఇబ్బందులు అవుతున్నాయన్నారు. షాపు యజమానులు నేమ్ బోర్డ్స్, ఇతర సామాన్లు రోడ్డుపై పెట్టి వ్యాపారం చేయడం వల్ల బాటసారులకు ఎన్నో ఇబ్బందులు అవుతున్నాయన్నారు. ఇలాంటి వాటిని వెంటనే సవరించుకోవాలని, లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వ్యాపారస్తులు రోడ్ల మీదికి వారి వస్తువులు ఉంచకూడన్నారు.వ్యాపారస్తులందరూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.లేని యెడల కేసులు నమోదు చేస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి వేధింపులు..మైనర్ బాలిక ఆత్మహత్య

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్

గత ఏడాది కాలంగా ప్రేమ పేరుతో యువకుడు చేస్తున్న వేధింపులను భరించలేక ఇంట్లోనే ఫ్యానుకు ఉరివేసుకొని మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట పట్టణ పరిధిలోని కాళ్లకుంట కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... సిద్దిపేట పట్టణం కాళ్లకుంట కాలనీకి చెందిన చిగురు కావ్య (17)పట్టణంలోని ప్రతిభ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. కాగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి తేజ రోజు కావ్యను ఇంటి నుంచి కాలేజీకి వెళ్లే సమయంలో వెంబడిస్తూ, ప్రేమించాలని పెళ్లి చేసుకోవాలంటూ అనేక ఇబ్బందులకు గురి చేస్తూ వస్తున్నాడు. కావ్య ఇంటి వద్ద కూడా మకాం వేసేవాడని, ఆమెను అనేక ఇబ్బందులకు గురి చేసే వాడిని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో అతడి వేధింపులను భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో కావ్య ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోయింది. తల్లి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవ తెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాలలో బదిలీ పై వెళ్ళిన ర్యాకం మల్లేశం, అందె రామచంద్రం,, ఎం. బాలకృష్ణ ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత 12 ఏండ్లుగా ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమం లో ఊస లక్ష్మీ, మాజీ సర్పంచ్ కాముని గోపాలస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ , ఎస్ఎంసీ మాజీ చైర్మన్ దీపంపల్లి కనకయ్య, ఎద్దు నర్సింలు, అంగన్వాడి టీచర్లు, సురేఖ, పద్మ, రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు జీ.వెంకటరాజం,, ఎం యాదయ్య, బి.నాగమణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- పంచాయతీ కార్యదర్శి చంద్రకళ



నవతెలంగాణ -నంగునూరు

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని పంచాయతీ కార్యదర్శి చంద్రకళ సూచించారు. శుక్రవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించారు.నంగునూరులో పలు వార్డులో పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు హాజరైనారు.

నాగరిగారి ప్రీతంను సన్మానించిన ఆనంద్



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన నాగరిగారి ప్రీతంని సిద్దిపేట పట్టణ 37వ కౌన్సిలర్ సాకి ఆనంద్, 20 వార్డ్ కౌన్సిలర్ రియాజ్ద్దీన్‌లు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ శ్రేణులు తండ నవీన్, బయ్యారం యాదగిరి, బత్తుల పర్శరాములు, ఎల్లూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి


- మంగోల్ గ్రామం మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్



నవ తెలంగాణ - కొండపాక

కుకునూరు పల్లి మండలం మంగోల్ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామసభలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో నుంచి డబ్బు దుర్వినియోగం చేశారని చేసిన ఆరోపణల్లో నిజం లేదని, అందులో నిజం ఎంత ఉందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామ మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ పేర్కొన్నాడు. ఆ నిధులను నిజానికి దుర్వినియోగం చేసింది గ్రామ కార్యదర్శి కొత్తగా వచ్చిన స్పెషల్ ఆఫీసర్, ఫీల్డ్ అసిస్టెంట్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. మండల స్థాయిలో జరిగిన సామాజిక తనిఖీలో అసలైన విషయాలు బయటపడ్డాయని ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలం లోని చెంచల్ చెర్వుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు బుడుగు రాజేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమోషన్‌తో బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, పరశురాములు, రమణ, సంపత్, రవీందర్‌రెడ్డి, సంజీవ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలోనె విద్యార్థులకు నాణ్యమైన విద్య నేర్పబడుతుందని, బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంద స్వరూప, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్, శంకర్, రాజు, కృష్ణ, రాజేశ్వరి, మాధవిలత, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ - కొండపాక

కొండపాక మండలం దమ్మకపల్లి గ్రామానికి చెందిన జామ చెట్టు కిష్టయ్య(38)అనే వ్యక్తి గురువారం రాత్రి క్రిమిసంహారక (పురుగుల) మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కిష్టయ్య భూతగాదాల విషయంలో కలత చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్‌లో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. భూ సమస్యల తగాదాల వల్ల ఏర్పడిన వివాదంతో కలత చెంది ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయొద్దు

- అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్





నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

విద్యార్థులు భవిష్యత్తు కోసం కష్టపడే తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని, అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు..చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేశాయన్నారు. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలనే అంశాల పై వివరించారు. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 ఏండ్ల లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలను, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేష్, స్కూల్ ప్రిన్సిపల్ వీణచందనం, అధ్యాపకులు హుస్నాబాద్ షీ టీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్ల కృష్ణ, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



నవ తెలంగాణ - మిరుదొడ్డి

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందే ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శివకుమార్, విద్యాప్రకాష్‌లను మండల విద్యాధికారి ప్రభుదాస్, చెప్యాల కాంప్లెక్స్ ప్రాథనోపాధ్యాయులు శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ ప్రవీణ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, పూల మాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇదే పాఠశాలకు నూతన ఉపాధ్యాయులుగా విచ్చేసిన, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా రవీందర్ రెడ్డి, రాములు, రాజేశ్వర్‌లను స్వాగతం పలుకుతూ వారిని కూడా శాలువలతో కప్పి, పూలమాలలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రభుదాస్ మాట్లాడుతూ... విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని, విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి మంచి విద్యను అందించడమే ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఉద్యోగులకు బదిలీలు అనేవి ఉద్యోగంలో నిరంతర ప్రక్రియ అని ఎక్కడ ఉన్న పాఠశాలలో విద్యార్థులను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయ వృత్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు, కృష్ణ, రాములు, రాజేశ్వర్, స్రవంతి, గ్రామస్తులు కుమార్, యాదగిరి, ప్రవీణ్, మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను చైతన్యం చేయడానికి ఏఐఎస్ఎఫ్ ముందుండాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్



నవ తెలంగాణ - సిద్దిపేట

సమాజంలో విద్యార్థులను చైతన్యం చేయడానికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)గా ముందుండాలని, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా నిర్మాణ బాధ్యులు,మాజీ రాష్ట్ర నాయకులు మంద పవన్ సూచించారు. శుక్రవారం ఎడ్ల గురువారెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమరశీల ఉద్యమాల రథసారధి ఏఐఎస్ఎఫ్ అని, ప్రస్తుత ఏఐఎస్ఎఫ్ నాయకత్వం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకు సాగాలని, సమస్యలపై ఉద్యమాలు చేస్తూనే సమాజంలో విద్యార్థులను చైతన్యం చేయాలని అన్నారు. మత్తు పానీయాలకు, డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జనార్దన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి జూనియర్ లెక్చరర్ నియామక పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థి వెంకటస్వామిని కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు అభినందించి, ఘనంగా సన్మానించారు. కళాశాలలో హెచ్ఈసీ స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పూర్తి చేసిన స్వామి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో పీజీ పూర్తి చేశాడు. ఇటీవల వెలువడిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో బీసీ-ఏ కేటగిరీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో, జనరల్ లో 116 స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో స్వామిని అభినందించి, సన్మానించి స్వీట్లు తినిపించారు. అనంతరం ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో పుట్టి అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి రాష్ట్రస్థాయిలో నిలవడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని తమ జీవితాల్లో ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. స్వామి మాట్లాడుతూ.. తాను గ్రూప్ వన్‌లో ప్రిలిమ్స్ అర్హత సాధించానని, మెయిన్స్ కోసం కష్టపడుతున్నట్టు చెప్పారు. తాను ఈ స్థాయిలో నిలవడానికి సహకరించిన కుటుంబ సభ్యులు, గురువులు, ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నగేష్, గంగాధర్, రాజశేఖర్, కౌసర్, సత్యనారాయణ, ఫాతిమా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాగరిగారి ప్రీతంను సన్మానించినట్టు సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, శ్రావణ్, బాలయ్య, కొలిమి బాబు, దశరథం, అవినాష్, తదితరులు పాల్గొన్నారు .

నీటి కొరత రాకుండా చర్యలు

- చైర్ పర్సన్ వనిత



నవ తెలంగాణ - దుబ్బాక

ప్రజల అవసరాల కొరకు నీటి కొరత రాకుండా చర్యలు చేపట్టామని, అందులో భాగంగానే నూతన బోరు బావిని ఏర్పాటు చేస్తున్నట్టు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి తెలిపారు. 15వ ఫైనాన్స్ నిధులు రూ.3 లక్షల వ్యయంతో శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18వ వార్డులో నూతన బోరు బావిని తవ్విస్తూ న్నామన్నారు. శుక్రవారంమున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ తో కలిసి చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనె మధుసూదన్, పులిగారి ఎల్లం పలువురున్నారు.

బస్సు కిందపడి మహిళ మృతి

నవతెలంగాణ-మర్కుక్

ప్రమాదవశాత్తు ప్రైవేట్ స్కూల్ బస్సు కిందపడి మహిళ మృతి చెందిన సంఘటన మర్కుక్ మండలం భావానందాపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భావానందాపూర్ గ్రామానికి చెందిన బాసారం యాదమ్మ(56) మతిస్థిమితం సరిగా లేక పోవడంతో ఎక్కడ పడితే అక్కడ కూర్చుని ఉండేది. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం ఇంటి ముందు ఆపి ఉన్న ప్రైవేటు స్కూల్ బస్సు వద్ద కూర్చుని అన్నం తింటుంది. ఇది గమనించని బస్సు డ్రైవర్ బస్సు తీయగా ఆమె బస్సు వెనకాల టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కొడుకు బాసారం వెంకటేష్ ఫిర్యాదు మేరకు మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మహిళా శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

- మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు పోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మహిళా శక్తి" పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై ఏపీఎంలు, సీసీలు, జిల్లా మహిళా సంఘ సభ్యులతో కలసి కలెక్టర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని,ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల రుణాలను అందజేయడంతో పాటు, ఎస్ హెచ్ జి మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు మెప్మా పీడీ ఇందిర, అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మత్స్య శాఖ అధికారి నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణమూర్తి, పశుసంవర్ధక శాఖ అధికారి విజయ శేఖర్ రెడ్డి , జిల్లా సమైక్య అధ్యక్షురాలు నవనీత, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపీఎంలు, సీసీలు, వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పభుత్వ రేషన్ బియ్యం పట్టివేత



నవ తెలంగాణ- దుబ్బాక

45 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న 3 ఆటోలను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్‌లు శుక్రవారం పట్టుకున్నారు.దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ...మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో మోతె శ్రీనివాస్, నూనె ప్రశాంత్, చింతల రవి, వీబుది సలీమ్, వీబుది సాయి ఐదుగురితో కలసి ఆటో నెంబర్లు ఏపీ 23 యూ5890, ఏపీ 15 వై 7413, ఏపీ 23 ఎక్స్ 4002 గల ఆటోల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం అమ్మడానికి తీసుకొని వెళుతున్నారన్న నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, సిబ్బంది, దుబ్బాక పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ... పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు.గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పీడీఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టినా, రవాణా చేసినా, గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు ఉన్న రవాణా చేసినా ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.దుబ్బాక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

విద్యార్థులకు ఎండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ గత ఆరేళ్ళ నుంచి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరమవుతాయన్నారు. కానీ 2019 నుంచి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయని తెలిపారు. మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయనారు. విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుంచి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదని వాపోయారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికేట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందన్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుంచి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు, వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. కానీ ఆయా మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదని వాపోయారు. అద్దె భవనంలో నడుస్తున్న గురుకులాలు ఎస్ఎంహెచ్ హాస్టల్స్‌కి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, శ్రావణి నాయకులు జగన్, ప్రవీణ్, భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

టూరిజం చైర్మన్‌ను కలిసిన శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

టూరిజం చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన పటేల్ రమేష్ రెడ్డిని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం హైదరాబాద్ నారాయణగూడ లోని తమ కార్యాలయంలో కలిసి షాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మిరుదొడ్డి మండల అధ్యక్షులు మద్దెల రాజేశం, చెన్నయి భూపాల్ గౌడ్, నేరెళ్ల కిష్టా గౌడ్ పద్మా రెడ్డి పాల్గొన్నారు.

నగదు బదిలీ పథకాన్ని రద్దు చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి వీడనాడాలని, నగదు బదిలీ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జోగిపేట ఎంఈఓ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయన్నారు. నెలకు రూ. 2 వేలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రతిరోజు గుడ్లు ఉడకపెట్టి ఇస్తున్న సరైన రేటు ఇవ్వడం లేదన్నారు. రాగి జావా తయారు చేయడానికి ప్రతి ఒక్క స్కూలుకు గ్యాస్ చెల్లించాలని, సరిపడ సామాగ్రి ఇవ్వాలని డిమాం డ్ చేశా రు. మధ్యాహ్నం భోజన కార్మికులను గుర్తించి కనీస వేతన అమలు చేసి ఇతర సౌకర్యాలు కల్పించాలని, రాగి జావాకు అదనంగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు సావిత్రమ్మ, శంకరమ్మ, రాణమ్మ, లక్ష్మి, చంద్రమ్మ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు వెల్లువ

నవతెలంగాణ -నంగునూరు



ఇటీవల నియమితులైన కార్పొరేషన్ చైర్మన్ లకు నంగునూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార చైర్మన్ గా నియమితులైన మెట్టు సాయికుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఎన్. ప్రీతం, టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన తూర్పు నిర్మల జగ్గారెడ్డిని వారివారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిని సత్తయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నంగునూరు గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు, నంగునూరు మండల ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్, దేవులపల్లి శ్రీకాంత్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ఇండియన్ గ్యాస్ మేనేజర్ సోమయ్య

నవ తెలంగాణ- మిరుదొడ్డి



మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇండియన్ గ్యాస్ మేనేజర్ సోమయ్య అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అన్నారు.మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి, చెట్లు పెరిగిన తర్వాత వర్షాలు రావడానికి ఎంతో అవసరం ఉంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు పర్యావరణ కూడా ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్యాస్ సిబ్బంది ప్రశాంత్, పాషా, కృష్ణ, మహేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమించిన భూదాన్, అసైన్డ్ భూములను ప్రభుత్వానికి అప్పగించాలి

- ప్రతాప్ రెడ్డి ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి
- మిత్రపక్షాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

నవతెలంగాణ-చేర్యాల




మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆక్రమించిన భూదాన్,అసైన్డ్ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ మిత్రపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. చట్టాలను తుంగలో తొక్కి తన అధికార, ధనబలంతో అధికారులను లోబర్చుకొని చేర్యాల ప్రాంతంలోని చేర్యాల, ముస్త్యాల, లద్నూరు, బంజర గ్రామాలలో 30 ఎకరాల 21 గుంటల విస్తీర్ణం గల భూదాన్, అసైన్డ్ మిగులు భూములను పేదల నుంచి లాక్కొని రెవెన్యూ, సబ్ రిజిస్టర్ అధికారులతో తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకుని యధేచ్ఛగా భూమిని అనుభవిస్తున్నాడని మిత్రపక్షాలైన సీపీఐ(ఎం), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలుగుదేశం, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు దక్కాల్సిన భూములను ఆక్రమించి అనుభవిస్తున్న ప్రతాప్ రెడ్డికి భూదాన్, అసైన్డ్ చట్టాల గురించి అవగాహన వుండి కూడా పిల్లి కండ్లు మూసుకుని పాలు తాగుతున్న చందంగా వ్యవహరిస్తూ చట్టాలను అతిక్రమించి భూములను కబ్జా చేసి రికార్డు చేయించుకొని భూమిని అనుభవిస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని అధికార కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ శివారు బీడీ కాలనీకి అతి సమీపంలో ఉన్న1030 సర్వే నంబర్‌లో ఏడెకరాల ఒక గుంట విస్తీర్ణం గల భూదాన్ భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని కుటుంబాలకు పంపిణీ చేయాలని అన్నారు. 984, 985, 997 సర్వే నంబర్లలో నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్ చేసి మున్సిపాలిటీకి, ప్రజల అవసరాలకు వదిలి పెట్టాల్సిన రెండెకరాల భూమిని ఇవ్వకుండా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడని, ఈ భూమిని క్రయవిక్రయాలు జరపకుండా చేర్యాల మునిసిపాలిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ఈ భూముల్లో జెండాలు పాతి పేద ప్రజలతో గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, ముస్త్యాల ప్రభాకర్,రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, రాళ్ల బండి చందు, ఎర్ర బోస్ అశోక్, మేర్గోజు ప్రవీణ్, బొంగోని భాస్కర్, నక్క బాలరాజు, టిఎమ్మార్పీఎస్ నాయకులు భూమిగారి నర్సింలు, భూమిగారి కిషోర్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, తాడూరి నర్సింలు, గుండ్ర రవీందర్, గర్నపెల్లి చంద్రం, కృష్ణమూర్తి, బ్రహ్మయ్యపోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో గ్రోత్ మేళా

- చిన్నారులకు పౌష్టికాహారంతో ఎంతో మేలు.
- తుక్కాపూర్ అంగన్వాడీ టీచర్లు

నవతెలంగాన-తొగుట




చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలో సరియైన మోతాదులో పోషక పదార్థాలు అందుతాయని అంగన్వాడీ టీచర్లు దూలం రేణుక, గజల్ రేఖ అన్నారు. శుక్రవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామం అంగన్వాడీ కేంద్రంలో గ్రోత్ మేళా నిర్వహించారు. పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి, పౌష్టికా హారం లోపాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 0 నుంచి 5 ఏండ్ల పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టి కాహారం అందుతుందన్నారు. పిల్లలు వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు గుర్తించి తల్లుల కి వివరించి చెప్పినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, ఆశా కార్యకర్త బి. స్వరూప, ఐకేపీ వివో లీడర్లు, చిన్న పిల్లల తల్లితండ్రులు, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ని బలోపేతం చేయాలి

- మాదాటి వినయ్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీనీ మరింత బలోపేతం చేయమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నట్టు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదాటి వినయ్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని నంది నగర్‌లో కేటీఆర్‌ను కలిసిన సందర్భంలో పై విధంగా అన్నట్టు ఆయన తెలిపారు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ 100 శాతం స్థానాలు గెలుచుకోవాలన్నారు. యువత ముందుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పినట్టు ఆయన పేర్కొన్నారు. యువతకు మంచి భవిష్యత్తు ఉందని ఆయన అన్నట్టు తెలిపారు. ఎవరికి భయపడే అవసరం లేదని కేటీఆర్ ధైర్యం ఇచ్చినట్టు పేర్కొన్నారు. కార్యకర్తలకు నాయకులకు తాము అండగా ఉంటామని చెప్పినట్టు అన్నారు.

టీజీఐఐసీ చైర్మన్‌ను కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి


నవతెలంగాణ-తొగుట



టీజీఐఐసీ మర్యాద పూర్వకంగా కలిసామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలో బషీర్ బాగ్‌లోని తమ చాంబర్‌లో టీజీఐఐసీ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మొదటిసారిగా నిర్మల జగ్గారెడ్డిని కలిసి శాలువతో సన్మానించమన్నారు.ఆయన వెంట దుబ్బాక నియోజకవర్గ కో- ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), పద్మా రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

నవ తెలంగాణ - కొండపాక




కొండపాక మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం అధికారులు మండల స్థాయి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామీలోని ప్రతి పనిని అధికారులు పూర్తిగా సమీక్ష చేసి రికార్డులను పరిశీలించారు. పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేశారు. డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ బాలకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ తనిఖీ అధికారులు ప్రభాకర్, ఈజీఎస్ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎలక్షన్ పద్ధతిలోనే యూత్ కాంగ్రెస్ ఎన్నికలు

- ఐవైసీ జోనల్ రిటైర్మెంట్ ఆఫీసర్ నీలేష్ మొహాడ్

నవతెలంగాణ- గజ్వేల్




సిద్దిపేట జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ప్రారంభమైనట్టు, ఈ ఎన్నికలు ఎలక్షన్ పద్ధతిలోనే జరుగుతాయని ఐవైసీ జోనల్ రిటైర్మెంట్ ఆఫీసర్ నీలేష్ మొహాడ్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఇంటిలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలేష్ మొహాడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో ఎన్నికలు ముగుస్తాయన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. పోటీలో వుండి గెలుపొందిన వారికి యూత్ కాంగ్రెస్‌లో చోటు ఉంటుందని, ఇది రాహుల్ గాంధీ సూచించిన విధంగా జరుగుతాయన్నారు. ఓటింగ్ ద్వారానే యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నుకుంటారన్నారు. పార్టీలో సీనియర్, జూనియర్ ఏముండదని ఎన్నికల ద్వారా ఎంపికైన వారికి కమిటీలో చోటు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలను పెంచి డీఎస్సీ నిర్వహించాలి

- గిరిజన సంఘాల నాయకుల నిరసన

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్




రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్, డీఎస్సీ ఉద్యోగాలను పెంచి పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని గిరిజన నాయకులు ఆరోపించారు. విద్యార్థులు చదువుకోవడానికి సమయం ఇచ్చి డీఎస్సీ పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలువకుంటే నిరుద్యోగులందరం ఏకమై రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. లంబాడి హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు సత్యం నాయక్, కృష్ణ నాయక్ గిరిజన సంగ నేత భుక్య తిరుపతి నాయక్, లక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌పీ జిల్లా మొదటి మహాసభను విజయవంతం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి రవిబాబు

నవ తెలంగాణ - సిద్దిపేట



28వ తేదీన జరిగే ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా మొదటి (ప్లీనరీ) మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి రవిబాబు కోరారు. శనివారం మహాసభ కరపత్రాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ గడ్డ మీద ఉన్న 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, అగ్రకుల పేదల తరపున ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు. తెలంగాణ గడ్డమీద మూడు అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఆయా పార్టీలో ఉన్న బీసీ, ఎస్సీ ,ఎస్టీలను జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకే పరిమితం చేస్తూ, ఎమ్మెల్యే ఎంపీ మెజార్టీ స్థానాలలో అగ్రకులాలే పోటీ చేసి విజయం సాధిస్తూ, ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్ర పాలన మొత్తం వారి చెప్పు చేతుల్లో పెట్టుకుంటున్నారని అన్నారు. పేదలందర్నీ ఏకం చేయడానికి ధర్మ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మంద జ్యోతి, జిల్లా డీఎస్పీ సీనియర్ నాయకులు రాజు, వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లన్న, సతీష్, అంజిబాబు, యాదగిరి, చందు అనిల్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో సృజనాత్మకతను, వైజ్ఞానిక దృక్పదాన్ని పెంచుతుంది

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ సిద్ధిపేట కలెక్టరేట్‌లి



శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా విద్యా శాఖ వారి ఆధ్వర్యంలో ఇన్ స్పైర్ అవార్డు-మనక్ కాంపిటేషన్ పోటిలకు సంబంధించిన గోడపత్రికను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థులలో సృజనాత్మకతను, వైజ్ఞానిక దృక్పదాన్ని పెంపొందించడానికి, నూతన ఆవిష్కరణలకు దోహదపడటానికి ఇన్ స్పైర్ అవార్డు- మనక్ కాంపిటేషన్ పోటీల కార్యక్రమం ఒక చక్కటి వేదిక అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు , ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులను రూపొందించాలన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. 6వతరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర, జీవశాస్త్ర, గణిత శాస్త్ర, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలి

- ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట



పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలని, విద్యార్థులు శారీరక, మానసిక అభివృద్ధి సాధిస్తారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని చంద్రమౌళి గార్డెన్ లో శుక్రవారం వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తోట సతీష్, ప్రధాన కార్యదర్శి కదుర్ల హరికృష్ణ అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయుల ఓరియంటేషన్ తరగతులు, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించి, మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడం కోసం వ్యాయామ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చి సంస్కారవంతమైన జీవితాన్ని అలవర్చేలా కృషి చేయాలన్నారు. ఎక్కడ తగ్గకుండా ప్రభుత్వ బడుల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మన వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కోకో అసోసియేషన్ రిఫ్రి బోర్డు చైర్మన్ సదానందం, ఆంటీ డ్రగ్స్ గురించి ఐటీ సెల్ ఎస్సై నరేందర్, వ్యాయామ విద్యా ప్రాధాన్యత గురించి వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవ రెడ్డి తరగతులు తీసుకున్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. రాఘవరెడ్డి , గౌరవ అధ్యక్షులు సోమేశ్వరరావు మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా మేమందరం ఎదురు చూసినటువంటి ఫిజికల్ డైరెక్టర్ ప్రమోషన్లను ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లా పేట టీఎస్ అధ్యక్షులు తోట సతీష్, ప్రధాన కార్యదర్శి కదుర్ల హరికృష్ణ మాట్లాడుతూ... ఈ యొక్క ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించుకోవడానికి అనుమతినిచ్చిన జిల్లా విద్యాధికారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ, రాష్ట్ర అధ్యక్షులు బి రాఘవ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సోమేశ్వరరావుని, నూతనంగా ప్రమోషన్ పొందిన వ్యాయామ ఉపాధ్యాయులందరినీ, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర బాధ్యులు శ్రీనాకర్ రెడ్డి, జిల్లా టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శి మురళీధర్, రాష్ట్ర బాధ్యులు ఇలియాస్ రావు, రమణారెడ్డి, విజయ రేఖ , లక్ష్మీనారాయణ, బిక్షపతి, సౌందర్య, కోశాధికారి రాంనర్సయ్య, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు



నవ తెలంగాణ - సిద్దిపేట

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు ప్రజలకు సూచించారు.పట్టణంలోని పలు వార్డులో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణితో కలసి ఆమె డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు వార్డులో నిలువ ఉన్న నీటిని తొలగించి, మున్సిపల్ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. దోమ కాటు వలన డెంగ్యూ వచ్చిన వారి ఇంటికి వెళ్లి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంట్లో నివాసుతులకు పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వారి ఇంటి పరిసరాల 200 మీటర్‌ల వరకు దోమల నివారణకై మురికి కాలవలో టీమో పాస్ పిచికారి చేయించి, బ్లీచింగ్ వేయించారు. శ్రీరామ రిఫ్రిజరేటషన్ వారు బయట వాషింగ్ మిషన్ లు ఉంచటం వలన వర్షపు నీరు నిల్వ అవుతాయని వెంటనే వాటిని తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు, అధికారులు, జవాన్‌లు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ -గజ్వేల్

సీజన్ వ్యాధులు మహా డేంజర్ అని, ఒక చిన్న దోమ- పెద్ద పెను ప్రమాదంకు కారణం అవుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వార్డులోధనలక్ష్మి కాలనీ నుంచి రాజీవ్ పార్క్ రోడ్డు ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్డు వరకు డ్రై డే కార్యక్రమం చేపట్టినామన్నారు. శుక్రవారం వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు.ఇంటింటికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వండి ఆరోగ్యంగా వుండండి అని సూచించారు. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే సీజనల్ వ్యాధుల మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నా రు.ప్రజల ఒదరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణకై డెమో ఫాస్ మందును మురికి కాలువలో పిచికారి చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్, ఆఫీసర్ ఎపిడమికు సెల్ సభ్యులు దేవసాని వాసుదేవ్, డి. నాగరాజు, దుర్గా గౌడ్, ఎస్.రమేష్, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు రాణి, నవనీత పాల్గొన్నారు .

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

- అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

నవతెలంగాణ- రాయపోల్



ప్రతి మనిషి తన జీవితంలో ఉజ్వల భవిష్యత్తు చదువుతోనే లభిస్తుందని విద్య ద్వారానే సమాజంలో ఉన్నత విలువ గుర్తింపు లభిస్తాయని, ప్రతి ఒక్కరు చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ట్రిబుల్ ఐటీకి ఎంపికైన దీక్షిత, పవన్ కుమార్‌లను ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారని అలాంటి విద్యార్థులకు సరైన ప్రోత్సాహం లభిస్తే మట్టిలో మాణిక్యాలు తయారవుతారన్నారు. ఇటీవల ప్రకటించిన త్రిపుల్ ఐటి ఫలితాలలో బేగంపేట విద్యార్థులు ఇద్దరు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. వీరినీ ఆదర్శంగా తీసుకొని వచ్చే ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు త్రిపుల్ ఐటీకి ఎంపిక కావాలన్నారు. విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యాబోధన అందుతుందన్నారు.అందరూ ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. సంపద హోదా ఇవ్వలేని గౌరవం, విలువ చదువు ద్వారా మాత్రమే లభిస్తాయన్నారు. కాబట్టి విద్యార్థులు అందరూ చదవాలి అందరూ ఎదగాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి బేగంపేట విద్యార్థులకు సన్మానం చేసిన ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నే గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ కుమార్, సంజీవ్, రాములు గౌడ్, నర్సింలు గౌడ్, నరేందర్, ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, వసంత, దివాకర్, శ్రీనివాస్ రెడ్డి, వసంత, పావని, సీఆర్పీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

త్రిపుల్ ఐటీకి ఎంపికవడం అభినందనీయం

- జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -నంగునూరు



పదో తరగతి ఫలితాల్లో నంగునూరు మండల కేంద్రంలో ఆరుగురు 10 జీపీఏ, త్రిపుల్ ఐటీకి 19 మంది ఎంపికవడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన 19 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులు, పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సిద్దిపేటకు చెందిన బీఆర్ ఫౌండేషన్ వారు పాఠశాలకు ఐదు కంప్యూటర్లు, ఒక ప్రింటర్ బహుకరించిన సందర్భంగా వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ... నంగునూరు ఉన్నత పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటిలో 19 మంది విద్యార్థులు సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఉత్తమ ఫలితాలు సాధించినందుగాను ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఉన్నతమైన ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాలకు కంప్యూటర్ బహూకరించిన బీఆర్ ఫౌండేషన్ ప్రతినిధి కొర్తివాడ కిషన్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు .ప్రభుత్వ పాఠశాలలకు అర్థిక సహకారం శుభ సూచకమన్నారు. అనంతరం డిఈవో ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. రవీంద్రారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భాగ్యలక్ష్మి,ఉపాధ్యాయులు మల్లికార్జున్,తిరుపతి, కన్యాలాల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలకు క్షేమం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్

నవతెలంగాణ- గజ్వేల్



ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలు క్షేమంగా ఉంటారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ అన్నారు. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గజ్వేల్ మున్సిపల్ పట్టణంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నా రు.అందువలన ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలు సుఖస ంతోషా లతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొకటిగా ప్రజలకు అందుతున్నా యన్నారు. ప్రజలకు అందుబాటు లో వుండి సేవలంది స్తున్న ఏకైక నాయకుడు నర్సారెడ్డి అన్నారు. నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం రానున్న కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, పెండింగ్ పనులకు సీఎం ద్వారా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు కావాలని గగ్గోలు పెడుతున్న రన్నారు. బస్టాండు పనులు పది ఏండ్లల్లో గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు.గజ్వేల్ ఎమ్మెల్యే స్థానానికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యే గా నర్సారెడ్డి గెలిచి మరింత అభివృద్ధి చేస్తారని ఆయన పేర్కొన్నారు.

స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

నవ తెలంగాణ- సిద్దిపట కలెక్టరేట్



రాష్ట్రంలో గత 6 ఏండ్ల నుంచి బకాయిలు ఉన్న రూ. 8,243 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ వెంటనే విడుదల చేయాలని శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా రాష్ట్ర కమిటీ ఛలో కలెక్టరేట్ ధర్నాలకు పిలుపులో భాగంగా సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కలెక్టరేట్ ధర్నాకి విద్యార్థులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. రాష్ట్రంలో ప్రజాపాలన తెచ్చామని, చేస్తున్నమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నాడు ఫీజులు కోసం అసెంబ్లీలో ధర్నా చేసిందని, నేడు అదే కాంగ్రెస్ ఫీజులు విడుదల చేయమంటే పోలీసులతో అణిచివేత చర్యలకి దిగుతుందన్నారు. రాష్ట్రంలో తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకుని ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, నాచారం శేఖర్ సహాయ కార్యదర్శులు చేప్యాల సంతోష్, గుండే అరుణ్ జిల్లా కమిటీ సభ్యులు అభి, భారత్, ప్రవీణ్, రాహుల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో భూకాల వర్ధంతి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ గ్రామంలో శుక్రవారం భూకాల నారాయణ వర్ధంతిని నిర్వహించినట్టు నిర్వాకులు భూకాల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. 18వ వర్ధంతి పురస్కరించుకొని పలు కార్యక్రమాలు చేశామన్నారు. గతంలో భూకాల అనేక సేవలు చేశారన్నారు. భూకాల నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమేష్ యాదవ్, అఖిల భారత యాదవ సంఘం గజ్వేల్ మండల శాఖ అధ్యక్షులు కోనమైన కన్నయ్య యాదవ్, గజ్వేల్ మండలం ఉపాధ్యక్షుడు అకారం రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ గజ్వేల్ నరసింహులు, మాజీ ఎంపీటీసీ రాజలింగం, కాటు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఆత్మహత్యకు కారకుడైన సీఐని అరెస్టు చేయాలి

డీబీఎస్ జాతీయ కార్యదర్శి పి. శంకర్
నవ తెలంగాణ-మెదక్ టౌన్



దళిత ఎస్.ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన అశ్వారావుపేట సి.ఐ జితేందర్ రెడ్డితో పాటు నలుగురు కానిస్టేబుళ్లపై హత్య నేరం కేసు నమోదు చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. దళితబహుజన ఫ్రంట్, మాల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ సిఐ వేధింపులను భరించలేక ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. కానిస్టేబుల్‌లను సస్పెండ్ చేసి సి.ఐని సస్పెండ్ చేయకుండా కేవలం బదిలీ చేశారన్నారు. మొత్తం సంఘటనపై న్యాయవిచారణ చేసి సిఐని సస్పెండ్ చేసి హత్యనేరం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే డిజిపి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్, మాల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, యంఆర్ పిఎస్ జిల్లా నాయకుడు బాల్ రాజు, మురళి, వివిధ సంఘాల నాయకులు స్వామి, ఎల్లం, నాగమణి, చంద్రం, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్
నవ తెలంగాణ-మెదక్ టౌన్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టి ఎస్ కే సి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 23న ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ గదిలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఇండస్ఇండ్ బ్యాంక్ ఆధ్వర్యంలోని భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్ సంస్థలో పని చేయడానికి లోన్ ఆఫీసర్లు కావలెనన్నారు. విద్యార్హతగా ఇంటర్మీడియట్ లోని అన్ని గ్రూపుల వాళ్ళ పాసైన విద్యార్థులు అర్హులు ఈ జాబ్ మేళాకు హాజరు కావడానికి కావలసిన రెజ్యూమ్, పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్, ఫోటో తీసుకొని రావాలన్నారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణలో కళాశాల టి ఎస్ కే సి సమన్వయకర్త వై ప్రవీణ్ కుమార్, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ తిరుమలరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల సుధాకర్, కామర్స్ శాఖధిపతి డాక్టర్ బి శరత్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, హరిత, అంజయ్య పాల్గొన్నారు.

నేడు పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్ బాబు
నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, తదితర కరెంట్ పనులు చేయనున్న నేపథ్యంలో మెదక్ పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్ బాబు తెలిపారు. ఐడిఓసి, ఎస్పీ ఆఫీసు, ఔరంగాబాద్, అవుసులపలి గ్రామలకూ శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. శనివారం ఉదయం 9.00 గంటల నుంచి 2.00 గంటల వరకు మెదక్ పట్టణంలో కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ జావేద్‌లు కోరారు.

పార్థివ లింగాల తయారీ

నవతెలంగాణ - నిజాంపేట



మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో భూంపల్లి గ్రామానికి చెందిన జయ రాములు అనే వ్యక్తి కాశీ నుంచి మట్టిని తీసుకొచ్చి మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో పార్థివ లింగాలను తయారుచేస్తున్నారు. వాటిని మరల కాశీకి పంపనున్నట్లు ఆయన తెలిపారు. గత వారం రోజుల నుంచి దాదాపు 6,500పార్థివ లింగాలను తయారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన మహిళలు ఎదుగని అరుణశ్రీ, కవిత, పప్పుల లహరి, సౌజన్య , చీకోటివినోద, చెరివిరాల శోభ, మంగమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రిన్సిపల్ పర్వత వర్ధిని
నవ తెలంగాణ-మెదక్ టౌన్ : మెదక్ పట్టణంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో 6, 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు ఈ నెల 22న ఉదయం 11 గంటలకు అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వత వర్ధిని తెలిపారు. 6వ తరగతిలో 17, ఏడవ తరగతిలో 4 అనాధలు 2, ఎస్సీ 2, ఎనిమిది తరగతిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 20 తేదీలోగా పాఠశాలలో దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు చదివిన లేదా చదువుతున్నా తరగతి బోనఫైడ్, పాస్ పోర్ట్ సైజు ఫోటో జత చేసి అందజేయాలన్నారు. అర్హత పరీక్ష రాసిన విద్యార్థినులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి, సీట్లు కేటాయిస్తామని ఆమె వెల్లడించారు.

టీజీపీఎస్సీ చైర్ పర్సన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ - నర్సాపూర్



హైదరాబాద్ బషీర్ బాగ్ లోని టీజీపీఎస్సీ కార్యాలయంలో టీజీపీఎస్సీ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన నిర్మలా జగ్గారెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

ఎమ్మెల్యే సునీత రెడ్డి
నవతెలంగాణ-నర్సాపూర్



మమత ఆసుపత్రి ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాచుపల్లి మమత ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభ సమయంలో ప్రజలు వైరస్, ఫీవర్‌తో పాటు వివిధ రకాల రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. అటువంటి వారికి కోసం ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని గుర్తు చేశారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు మమత ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. అదేవిధంగా వనమహోత్సవములు భాగంగా మున్సిపల్ కార్యాలయావరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, కౌన్సిలర్లు పంబల రామచందర్, ఎరుకల యాదగిరి, బుచ్చేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి బబ్బ నాయక్, బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి, సత్యం గౌడ్, కమిషనర్ శ్రీ జైతురామ్ నాయక్, మేనేజర్ మధుసూదన్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ఎమ్మెల్యే సునీత రెడ్డి
నవ తెలంగాణ - నర్సాపూర్



నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నీ వాయిదా వేయాలి అన్నారు. నిరుద్యోగుల కోసం 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కోసం మెగా డీఎస్సీ ని వెంటనే ప్రకటించాలన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేంతవరకు నిరుద్యోగుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్క రించాలని లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నహీముద్దీన్, మాజీ జెడ్పిటిసి బాబ్యానాయక్, సత్యం గౌడ్, శేఖర్, రింగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

రాయిలపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి
నవతెలంగాణ-కౌడిపల్లి



మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత అందరి పైన ఉందని రాయిలపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రాయిల పూర్ స్పెషల్ ఆఫీసర్ లవీన జ్యోతి అన్నారు. మండలంలోని రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయిలపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, స్పెషల్ ఆఫీసర్ లవీన జ్యోతి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. భవిష్యత్తు కాలం చెట్ల పైన ఆధారపడి ఉందని, స్వచ్ఛమైన గాలి వెలుతురు ఉంటే అందరూ ఆరోగ్యం అందంగా ఉండగలుగుతారని పేర్కొన్నారు. చెట్లు లేకపోవడం, అడవులు నరికి వేయడం వల్ల వర్షపాతం బాగా తగ్గిపోతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, జగదీశ్వర్, కవిత, లక్ష్మి, అనిల్ ప్రసాద్ రెడ్డి, కృష్ణవేణి, కృష్ణమూర్తి, దీపిక, లక్ష్మీనారాయణ, పిఈటి కృష్ణగౌడ్, పంచాయతీ కార్యదర్శి సలీం, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, టిప విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు పచ్చదనానికి నిలయం ఎస్సీ హాస్టల్

ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు
విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం స్నాక్స్
నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం కట్టించి దాదాపు 36 సంవత్సరాలు అవుతున్నది. హాస్టల్ చుట్టూ పచ్చని చెట్లతో జామ, అల్లనేరేడు, మామిడి, పనస పండు చెట్లతో కప్పబడింది . ఆర్గానిక్స్ కూరగాయలు ఇక్కడే పండిస్తారు. విద్యార్థులకు ప్రతిరోజు స్నాక్స్, రెండు రోజులకు ఒకసారి గుడ్డు, ప్రతి ఆదివారం చికెన్, ఆకుకూరలతో మంచి పుష్టికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తుంటారు. విశాలమైన గదులు బెడ్లు, మంచాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతతకు నిలయం నిజాంపేట హాస్టల్ అని చెప్పవచ్చు. హాస్టల్‌కు వెనుక బాగాన జిల్లా పరిషత్ హై స్కూలు, ముందు బాగాన ప్రాథమిక పాఠశాలలు ఉన్నవి. ఒకప్పుడు ఎక్కడెక్కడి నుండో విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకునేవారు. దౌల్తాబాద్, చేగుంట శంకరం పేట, (ఆర్) దుబ్బాక, రామయంపేట, మండలాల నుంచి విద్యార్థులు వచ్చి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో జీవిస్తున్నారు. ఇంజనీర్లుగా లెక్చరర్లుగా స్థిరపడ్డారు. హాస్టల్ మెదక్ జిల్లాలోనే ప్రసిద్ధి చెందినది. 3 తరగతి నుండి, 9 తరగతి వరకు, అడ్మిషన్లు చేసుకుంటున్నారు. పదవ తరగతి వరకు ఉంటే బాగుండేదని మండల ప్రజలు వేడుకుంటున్నారు. సంబంధిత షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వెంటనే మండల కేంద్రంలోని హాస్టల్లో పదవ తరగతి వరకు అడ్మిషన్లను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

